## మంత్రి పువ్వాడ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



బీఆర్ఎస్‌లో చేరుతున్న యువకులు

ఖమ్మం, నవంబర్ 2: ఖమ్మం నగరం త్రీ టౌన్‌లోని 46వ డివిజన్ నుంచి కన్నం ప్రసన్న కృష్ణ అధ్వర్యంలో మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో దాదాపు 75 మంది యువత బీఆర్ఎస్‌లో చేరారు. గురువారం డివిజన్‌లో జరిగిన కార్యక్రమంలో వారికి మంత్రి అజయ్‌కుమార్ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో జ్ఞానేశ్వర్, జాని, దోసపాటి రాజ, మారపాక సందీప్, షరీఫ్, నరేశ్‌తో పాటు 75 మంది యువకులు ఉన్నారు.

## వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరికలు



తాతా మధు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

ఖమ్మం, నవంబర్ 2: ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సొంత గ్రామమైన పిండిప్రోలు చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. నగరంలోని తెలంగాణ భవన్‌లో సీపీఎం, ప్రజాపంథా, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కుటుంబాల వారు ఆయా పార్టీలకు రాజీనామా చేసి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ తాతా మధు కండువాలు కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్‌లో చేరిన వారిలో రాయిండ్ల ముత్తయ్య, కత్తుల సాగరు, బొట్ల గురుస్వామి, పాలవాయి నాగరాజు, కత్తుల తిరుమలరావు, రాయిండ్ల వెంకన్న, పాలవాయి లచ్చయ్య, పేరాల లక్ష్మయ్య, కలపాల నాగేశ్వరరావు, పాలవాయి గురమ్మ, ఆరంపల విరన్న, నాతి పాపారావు, రాయిండ్ల రామకృష్ణ, కత్తుల వేణు, పాలవాయి బాలరాజ్, సుంకూర్ విజయ్ కుమార్‌లు ఉన్నారు. నాయకులు పరికపల్లి శేఖర్, చింతనిప్పు కృష్ణచైతన్య, తాళ్లూరి జీవన్, పుల్లుగ్జి వెంకటేశ్వర్లు, చామకూరి రాజుకుమార్, బాషబోయిన వీరన్న, కిన్నెర రమేశ్, అయిలపొంగు వెంకన్న, కత్తుల రాజు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారంలో పువ్వాడ వసంతలక్ష్మి

ఖమ్మం, నవంబర్ 2: ఖమ్మం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను గెలిపించాలని, హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని కోరుతూ ఆయన సతీమణి పువ్వాడ వసంతలక్ష్మి అన్నారు. గురువారం ఆమె నగరంలోని 11వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రమాదేవి, పద్మ, షకీనా, ప్రసన్న, వెంకటేశ్వర్లు, లక్ష్మి, స్వప్న, నాగమణి, శ్రీనివాసచారి, గోపి, సందేశ్ ఉన్నారు.

## 'అక్రమ మద్యం' నిరోధానికి టోల్ ఫ్రీ నెంబర్

మామిళ్లగూడెం, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్రమ మద్యం నిరోధానికి ఎక్సైజ్‌శాఖ 1800–425–2523 టోల్ ఫ్రీ నంబర్‌తోపాటు వెరిట్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చామని ఉమ్మడి జిల్లా ఎక్సైజ్‌శాఖ డిప్యూటీ కమిషనర్ జి.జనార్దన్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

## లెక్కకు మించి లావాదేవీల వివరాలు అందించండి

మామిళ్లగూడెం, నవంబర్ 2: ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల్లో లెక్కకు మించిన నగదు లావాదేవీలకు సంబంధించిన ఖాతాల సమాచారాన్ని ఎన్నికల నోడల్ అధికారి అకౌంటింగ్‌కు రోజు వారీగా అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనుమానిత ఖాతాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు.

ఖమ్మం, నవంబర్ 2: నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా సాగే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశించారు. గురువారం ఆయన మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఖమ్మం నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాన్ని తనిఖీ చేసి సంబంధిత అధికారులకు సూచనలిచ్చారు.

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యాలయాన్ని కలెక్టర్ వి.పి.గౌతమ్ గురువారం సాయంత్రం ప్రారంభించారు.

# జంట నగరాలకు దీటుగా ఖమ్మం అభివృద్ధి

### బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి అజయ్‌కుమార్

ఖమ్మం, నవంబర్ 2: జంట నగరాలకు దీటుగా ఖమ్మం నగరాన్ని అభివృద్ధి చేశానని మంత్రి, బీఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. గురువారం ఖమ్మం నగరంలోని 45వ డివిజన్‌లో ఖమ్మం కెమిస్ట్, డ్రగ్గిస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమ్మేళనంలో మంత్రి అజయ్‌కుమార్ పాల్గొని మాట్లాడారు. నగరంలో నేటి వరకు ఎలాంటి వసూళ్లు, చందాలకు పాల్పడకుండా, బెదిరింపులు లేకుండా ఖమ్మం శాంతి భద్రతలకు నిలయంగా మార్చామని అన్నారు. ఎన్ని కల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు పారుపల్లి రమేష్, హరిగోపాల్, రమణ, కృష్ణారెడ్డి, చరణ్, నవీన్, నంద, మౌలాలి, సాహు, నర్సింహారావు, కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు, బీఆర్ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, మెడికల్ రిప్రజెంట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

#### చిరువ్యాపారులకు అండగా ఉంటా..

ఖమ్మం, నవంబర్ 2: చిరువ్యాపారులకు అండగా ఉంటానని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఖమ్మం నగరంలో గురువారం సాయంత్రం 44వ డివిజన్‌లో కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. తనపై కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు నోటికి వచ్చిన అబద్ధాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ఖమ్మం నగరాన్ని తాను అహర్నిశలు శ్రమించి అభివృద్ధి చేశానని, కానీ తుమ్మల మాత్రం తానే అభివృద్ధి చేశానని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. తాను నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరించానన్నారు. గెలిచినా, ఓడినా తాను ప్రజల మధ్యే ఉంటానన్నారు. తన హయాం లోనే చిరువ్యాపారుల కోసం సముదాయాలు నిర్మించానన్నారు. సమావేశంలో ఎంపీ నామా నాగేశ్వర రావు, ఎమ్మెల్సీ తాతా మధు, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, దోరేపల్లి రవికుమార్, తాజుద్దీన్, తాళ్లూరి జీవన్‌కుమార్, శీలంశెట్టి వీరభద్రం, జక్కుల లక్ష్మయ్య, జాని, తిరుమలరావు, కోటి, రామారావు, శ్రీనివాస్‌నాయక్, సెహానా బేగం, మోయిన్, సర్దార్‌బీ, ఖలీల్ పాల్గొన్నారు.

ఖమ్మం, నవంబర్ 2: ఖమ్మం నగరంలోని బృందావనం గార్డెన్స్‌లో గురువారం సాయంత్రం మంత్రి అజయ్‌కుమార్ కేబుల్ టీవీ ఎంఎస్వో, కేబుల్ ఆపరేటర్స్, టెక్నీషియన్స్‌తో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. తొమ్మిదిన్నరేళ్ల నుంచి తాను కేబుల్ ఆపరేటర్స్‌కు అండగా ఉంటున్నానన్నారు. ఎంఎస్వోల సమస్యలు పరిష్కరించి ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఆర్జేసీ కృష్ణ, పగడాల నాగరాజు, పల్లా రాజశేఖర్, ఎంఎస్వోలు యార్లగడ్డ రాఘవ, వెరపనేని శ్రీనివాస్, కనపర్తి సంజీవరావు, ఎండీ ఉస్మాన్, పేడేటి వెంకట్, పాలడుగు పాపారావు, ఉపేందర్, ప్రవీణ్, భరత్, ఆదినారాయణ, రామారావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం ఎడ్యుకేషన్, నవంబర్ 2: నగరంలోని పాఠశాలలో గురువారం రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఖమ్మం నగరాన్ని గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్లకు దీటుగా అభివృద్ధి చేశానన్నారు. ఐటీ హబ్ ద్వారా వందలాది మందికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేసుకునే అవకాశం కల్పించానన్నారు. అభివృద్ధిని కొనసాగించేందుకు మరొకసారి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల చైర్మన్ ఇంజం వెంకటరమణారావు, డైరెక్టర్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, కార్పొరేటర్ లక్ష్మీనాగేశ్వరరావు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు రామచంద్రరావు, హార్వెస్ట్ విద్యాసంస్థల అధినేత రవిమారుత్, నాయకులు రాంప్రసాద్, గోపిరెడ్డి, అమరగాని వెంకన్న పాల్గొన్నారు.

#### అన్నప్రసాద వితరణ

ఖమ్మం, నవంబర్ 2: ఖమ్మం నగరం చైతన్యనగర్‌లోని శ్రీధర్మశాస్త అన్నదాన సేవా సమితి ట్రస్ట్ ద్వారా 40 రోజుల పాటు అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాదాలు ఇవ్వాలని నిర్వాహకులు నిర్ణయించారు. గురువారం ఈ మేరకు ట్రస్ట్‌లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అయ్యప్పస్వామి మండపంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ట్రస్ట్ చైర్మన్ మేకల హనుమంతరావు, 11వ డివిజన్ కార్పొరేటర్ సరిపూడి రమాదేవి, నాయకులు పగడాల నాగరాజు, పొన్నం వసంత్, అట్లూరి మధు, పుల్లం రాజు, వల్లభనేని రామారావు, బత్తుల మురళి, గోపి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపు.. అభివృద్ధికి మలుపు



పాండురంగాపురంలో బీఆర్ఎస్ ప్రచారం..



ప్రచారం నిర్వహిస్తున్న ఆర్జేసీ కృష్ణ

ఖమ్మం, నవంబర్ 2: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధికి మలుపుగా మారుతుందని ఆ పార్టీ సీనియర్ నాయకుడు, అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ పేర్కొన్నారు. పార్టీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ 30వ డివిజన్ కార్పొరేటర్ ముక్కాల కమలమ్మ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో కృష్ణ పాల్గొని గడప గడపకూ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో ముక్కాల రాజేష్, గొరోజు వసంతబాబు, వడ్డే వినోద్, నిగడాల కొండలరావు, కట్ల రవి, నూనె నందు, దారావత్ నరేష్, మిట్టపల్లి మల్లికార్జున్, యువజన సంఘం నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

#### మండలంలో బీఆర్ఎస్ ప్రచారం

రఘునాథపాలెం, నవంబర్ 2: సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే ఓటెయ్యాలని ఆ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ గెలుపును కాంక్షిస్తూ గురువారం డివిజన్లలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థించారు. ఖమ్మం నగరం 2వ డివిజన్ పాండురంగాపురంలో బీఆర్ఎస్ నేతలు గడప గడపకూ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. బూతు కన్వీనర్లు చిలుమూరు కోటి, సీహెచ్ సుబ్బారావు, మేడబోయిన పెద్ద మల్లేశం, కొట్నాల ఉపేంద్రాచారి, కుర్రా మాధవరావుల ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో హెచ్ ప్రసాద్, ఫయాజ్, సత్యనారాయణరెడ్డి, కొండల్, శేఖర్, చిలకమ్మ, మేడెబోయిన ఉపేందర్ పాల్గొన్నారు.

# 5న ఖమ్మంలో సీఎం ప్రజా ఆశీర్వాద సభ

### సభాస్థలిని పరిశీలించిన మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ఖమ్మం, నవంబర్ 2: ఈ నెల 5న ఖమ్మం నగరంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజా ఆశీర్వాద సభ జరుగనుంది. సీఎం కేసీఆర్ హాజరుకానున్న ఈ సభను ఖమ్మంలోని ఎస్ఆర్అండ్‌బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్నారు. ఇందుకోసం ఇప్పటికే శరవేగంగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. కాగా, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం ఇక్కడికి చేరుకొని సభా ప్రాంగణాన్ని, ఏర్పాట్లను పరిశీలించారు. ఆయనతోపాటు ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వర రావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఎమ్మె ల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, ఇతర ప్రజాప్రతినిధులు కూడా సభా ఏర్పాట్లను పరిశీలించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్, పార్కింగ్, స్టేజీ, వివిధ గ్యాలరీల ఏర్పాటు తదితర అంశాలపై చర్చించారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీసు అదికారులను కోరారు. డీసీసీబీ, టీఎస్ సీడ్స్ చైర్మన్లు కూరాకుల నాగభూషణం, కొండబాల కొటేశ్వరరావు, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



నగరంలో సభా స్థలిని పరిశీలిస్తున్న మంత్రి అజయ్, ఎంపీ వద్దిరాజు

## స్ట్రాంగ్ రూం వద్ద అప్రమత్తంగా ఉండాలి

### కలెక్టర్ వీపీ గౌతమ్, సీపీ విష్ణువారియర్



స్ట్రాంగ్ రూంలను పరిశీస్తున్న కలెక్టర్

ఖమ్మం రూరల్, అక్టోబర్ 2: స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతకు ఏర్పాటు చేసిన అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని పొన్నెకల్ గ్రామ పరిధిలోని శ్రీచైతన్య ఇంజినీరింగ్ కళాశాలల భవనాలను కలెక్టర్ పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని విభాగాల బ్లాకులను పరిశీలించారు. స్ట్రాంగ్‌రూం సీల్, తాళాలను కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసుధన్ నాయక్, అదనపు డీసీపీ ప్రసాదరావు, ఎస్డీసీ రాజేశ్వరీ, ఏడీ సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, జిల్లా సంక్షేమ అధికారిణీ సుమ, ఏసీపీ బస్వారెడ్డి, తహసీల్దార్ రామకృష్ణ, ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.